# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017

## ప్రథమ భాష - తెలుగు

### పార్టు - ఎ & బి

తరగతి : 6) (గరిష్ఠ మార్కులు:80) (సమయం : 2.45 గం॥

మార్కులు: 30 పార్టు-ఎ

విద్యార్థులకు సూచనలు :

1) విద్యార్థులు ప్రశ్నాపత్రం చదువుకోవడానికి 15 ని॥లు సమయం ఇవ్వాలి.
2) విద్యార్థి విభాగం - ఎ కి సంబంధించిన జవాబులు నిర్ధేశించిన సమాధాన పత్రంలో రాయాలి.
3) విభాగం - బి కి సంబంధించిన జవాబులు అదే సమాధాన పత్రంలోనే రాసి, విభాగం - ఎ సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వవలెను.
4) విభాగం - బి కి సంబంధించిన జవాబులు, విభాగం - ఎ సమాధాన పత్రంలో రాసినట్లయితే మార్కులు ఇవ్వబడవు.

* * *

## విభాగం - ఎ

*I. అవగాహన - ప్రతిస్పందన : (24 మార్కులు)*

**1. ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగము లేకుండా పూరించి, భావం రాయండి.** 1×8=8

పాలను ........... వలదుర సుమతీ.

**(లేదా)**

పూజకన్నా ........... వినురవేమ.

**2. ఈ క్రింది పరిచిత గద్యాన్ని చదివి, ప్రశ్నలకు జవాబులిమ్ము.** 4×1=4

ఒకనాడు పొద్దు వాలుతున్న వేళకు, తాబేలు, కాకి, ఎలుక ఒక చోటికి చేరాయి. కానీ మేతకు వెళ్ళిన జింక ఇంకా రాలేదు. ఎందుకు రాలేదో తెలియక మిత్రుడి కోసం కలతపడుతున్నాయి. ఏం చేయాలో తెలియలేదు. త్వరత్వరగా చీకటి ముసురుతూ

[ Turn Over...

ఉంది. తాబేలు గబగబా పాకి వెళ్ళలేదు. చిత్రాంగుణ్ణి ఎటుపోయి వెదకాలో ఎలుకకు తెలియడం లేదు. కాకి మనస్సులో తళుక్కున ఒక ఉపాయం మెరిసింది. అప్పుడది రెక్కలు విప్పింది. చటుక్కున లేచింది. గబుక్కున పైకి చూసింది. రివ్వున ఎగిరింది. ఎగురుతూ ఎగురుతూ, కళ్ళు విప్పార్చి ఇటూ, అటూ చూస్తూనే ఉంది. ఒకచోట దాని చూపు నిలిచింది. హఠాత్తుగా క్రిందికి దిగింది. వలలో చిక్కుకున్న జింకను చూసింది. బయటకు రాలేక అల్లాడిపోతున్న నేస్తాన్ని చూసి, దుఃఖించింది. చిత్రాంగుడి దగ్గరికి వెళ్ళింది.

ప్రశ్నలు : అ) కథలోని మిత్రులు ఎవరెవరు ?

ఆ) కాకి, తాబేలు, ఎలుక ఎందుకు కలతపడుతున్నాయి ?

ఇ) కాకి తన మనస్సులో ఉపాయం రాగానే ఏమిచేసింది?

ఈ) పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

***3. క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4×1=4***

ఒక దట్టమైన అడవి మధ్యలో ఒక అందమైన బుజ్జి మామిడిచెట్టు ఉండేది. దాని సన్నని కొమ్మల మధ్య నుంచి దూరి వెళ్ళడం అంటే గాలికి ఎంతో ఇష్టం. ఆ కొమ్మల మీద కూచోడం పక్షులకు ఇష్టం. ఒక్కొక్కప్పుడు కోతులు కొమ్మలను పట్టుకొని ఆడుకుంటూ, ఊగుతూ ఉండేవి. చెట్ల తొర్రల్లో చీమలు కాపురం ఉండేవి. ఉడతలు పైకీ, కిందికీ తిరుగుతూ సందడి చేస్తూ ఉండేవి. వీటన్నిటితో చెట్టు స్నేహంగా మెలిగేది. ఇవన్నీ చెప్పే కబుర్లు వినడం చెట్టుకు చాలా ఇష్టం.

ప్రశ్నలు : అ) గాలికి ఏమిష్టం?

ఆ) చీమలు ఎక్కడ కాపురముండేవి ?

ఇ) ఈ పేరా ఏచెట్టు గురించి చెప్పబడింది?

ఈ) ఈ పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

[ Contd...3

4. ఈ క్రింది పరిచిత గేయాన్ని చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి. 4×1=4

అనగనగా ఒక దేశం
దేశంలో ఒక నగరం
నగరి ప్రక్క నది ఒక్కటి
నది ప్రక్కన గిరి ఒక్కటి
కొండమీద గుడి ఉందట !
గుడి ముందర గోపురమట !
ఆ గోపురమున గంటలు
మ్రోగునంట తమకు తామె.

ప్రశ్నలు : అ) నది ఒడ్డున కొండమీద ఏముంది ?

ఆ) గుడి ముందు ఏముంది ?

ఇ) గోపురమున గల గంటల విశిష్టత ఏమిటి?

ఈ) గేయం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

5. ఈ క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి. 4×1=4

అల్పుడెపుడు పల్కునాడంబరముగాను
సజ్జనుండు పల్కు చల్లగాను
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా
విశ్వదాభిరామ ! వినురవేమ !

ప్రశ్నలు : అ) అల్పుని మాటలు ఎలా ఉంటాయి?

ఆ) ప్రేమగా, ఆప్యాయంగా ఎలాంటి వారు మాట్లాడతారు?

ఇ) ఈ పద్యానికి మకుటం ఏది ?

ఈ) పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

II. <u>వ్యక్తీకరణ – సృజనాత్మకత</u> : (36 మార్కులు)

2×2=4

క్రింది లఘు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

6. అహంకారం వల్ల కలిగే అనర్థాలు రాయండి.

7. 'జారిన గుండె' కథా రచయిత గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి.

[ Turn Over...

క్రింది వ్యాసరూప ప్రశ్నలలో ఒక్కొక్క దానికి జవాబులు రాయండి. 4×8=32

8. స్వాతంత్ర్య దినోత్సవపు పతాకావిష్కరణ కార్యక్రమం మీ పాఠశాలలో ఎలా జరిగిందో సొంతమాటలలో రాయండి.

(లేదా)

'మ్రోగిన గంటలు' గేయ సారాంశాన్ని మీ సొంత మాటల్లో రాయండి.

9. మీరు పెద్దయ్యాక మీ తల్లిదండ్రులకు ఎలా సేవ చేయదలచారో సొంతమాటల్లో రాయండి.

(లేదా)

చిత్రాంగుడు రాజభవనం నుండి అడవికి చేరిన విధం వివరించండి ?

10. 'త్యాగం' కథలో విక్రమార్కుని స్థానంలో మీరుంటే ఏంచేసేవారో రాయండి.

(లేదా)

బ్రహ్మయ్యకున్నట్లు మీకే అలాంటి మంత్రశక్తి ఉంటే ఏమేంచేస్తారు?

11. "మణిపూసలు" పాఠంలోని పద్యాల ఆధారంగా నాలుగు సూక్తులను రాయండి.

(లేదా)

"స్నేహబంధం" పాఠంలో వేటగాడు తరమడంతో భయంతో పరిగెత్తుకొనివచ్చిన జింకతో, కాకి, తాబేలు, ఎలుకల మధ్య సంభాషణ రాయండి.

కాకి: నువ్వెవరివి? ఎందుకు పరిగెత్తుకుంటూ వచ్చావ్?

జింక: నేను చిత్రాంగుణ్ణి....

Regd. No. : ☐ **1-A** Marks : ☐

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017

## ప్రథమ భాష - తెలుగు

## పార్టు - బి

తరగతి : ౬) (గరిష్ఠ మార్కులు : ౨౦)

| విద్యా ప్రమాణాలు | అవగాహన-ప్రతిస్పందన | వ్యక్తీకరణ-సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 నుండి 5=5 | ౬ నుండి 11=౬ | ౨౦ | | |
| కేటాయించిన మార్కులు | ౨౪ | ౩౬ | ౨౦ | ౮౦ | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు : ........................................ సెక్షను ..................... రోలు నెం :..........

విద్యార్థులకు సూచనలు :-

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగు సమాధానాలు బ్రాకెట్లలో గుర్తించండి.
2. విభాగం - బి కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్న పత్రంనందే రాసి, విభాగం - ఎ సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వవలెను.

* * *

<u>విభాగం - బి</u>

*III.* <u>భాషాంశాలు :</u>

ఈ క్రింది వాక్యాలలో గీత గీసిన పదాలకు తగిన జవాబు గుర్తించండి. 20×1=20

1. హిమాలయ <u>గిరులు</u> మంచుతో కప్పబడి ఉంటాయి. ( )
   అర్థం గుర్తించండి.
   1) గుట్టలు 2) పుట్టలు
   3) పర్వతాలు 4) చెట్లు

[ Turn Over...

2. ఎలుక కన్నంలో నివసిస్తుంది. **అర్థం గుర్తించండి.** ( )

1) రంధ్రము 2) చెట్టు

3) భూమి 4) కొండ

3. అందరికీ మేలు చెయ్యాలి. కాని _____ చేయకూడదు.

**సరియైన వ్యతిరేక పదం గుర్తించండి.** ( )

1) మంచి 2) ఉపకారం

3) కీడు 4) పరిహాసం

4. మా పాఠశాలలో జెండా ఎగురవేశారు. **పర్యాయ పదాలు గుర్తించండి.** ( )

1) పతాకం, టెక్కెము 2) జెయం, విజయం

3) రంగు, రాట్నం 4) ధ్వజము, స్తంభం

5. ఇతరులతో జగడము లాడరాదు. - **పర్యాయ పదాలు గుర్తించండి.** ( )

1) సరదా, సందడి 2) తగవు, పోట్లాట

3) పరువు, ప్రతిష్ఠ 4) హాస్యం, నవ్వు

6. నేను ఇంటిపనిలోమా అమ్మకు సహాయం చేస్తాను. -

**వికృతి పదం గుర్తించండి.** ( )

1) సాయం 2) రాతిరి

3) స్నేహం 4) అటవి

7. చెడ్డవారితో నెయ్యం ప్రమాదకరం. - **ప్రకృతి పదం గుర్తించండి.** ( )

1) నయం 2) స్నేహం

3) సన్నిహితం 4) న్యాయము

[ Contd...3

**1-A**

8. ఒక అక్షరానికి ఆదేహల్లు ఒత్తుగా చేరితే దాన్ని ఏ అక్షరం అంటారు. ( )

1) సంయుక్తాక్షరం 2) ద్విత్వాక్షరం

3) పరుషాక్షరం 4) అంతస్థం

9. కోర్కెలు <u>కొనసాగవిపుడు</u> ఆ కొండమీద - **సంధి విడదీయండి.** ( )

1) కొనసాగవు + విపుడు 2) కొనసాగవు+ అప్పుడు

3) కొనసాగవు+యిపుడు 4) కొనసాగవు+ఇపుడు

10. <u>రామయ్య</u> మా పాలిట దేవుడు. **సంధి పేరు గుర్తించండి.** ( )

1) అత్వసంధి 2) ఇత్వసంధి

3) ఉత్వసంధి 4) ఏదీ కాదు

11. జింక భయం<u>తో</u> పరుగెత్తుతూ వచ్చింది. **ఏ విభక్తి.** ( )

1) ప్రథమా 2) ద్వితీయ

3) తృతీయ 4) చతుర్థీ

12. లింగ వచన విభక్తులు లేని పదాన్ని ఏమంటారు ? ( )

1) నామవాచకం 2) క్రియ

3) విశేషణం 4) అవ్యయం

13. "<u>యుగంధరం</u>" పాఠశాలకు వెళ్ళాడు. **ఇది ఏ భాషాభాగం.** ( )

1) నామవాచకం 2) సర్వనామం

3) క్రియ 4) విశేషణం

14. "వసంత అన్నం తిని బడికి వచ్చింది". **ఇది ఏ వాక్యం ?** ( )

1) సామాన్య వాక్యం 2) సంశ్లిష్ట వాక్యం

3) సంయుక్త వాక్యం 4) ఏదీ కాదు

[ Turn Over...

15. ఈ క్రింది వాటిలో పరుషాక్షరాలు ఏవి? ( )

1) గ, జ, డ, ద, బ 2) ఙ, ఞ, ణ, న, మ

3) క, చ, ట, త, ప 4) శ, ష, స, హ

16. అందు, న – ఏ విభక్తి ప్రత్యయాలు ? ( )

1) ప్రథమా 2) పంచమీ

3) షష్ఠీ 4) సప్తమీ

17. పనిని తెలిపే పదాన్ని ఏమంటారు ? ( )

1) క్రియ 2) విశేషణం

3) సర్వనామం 4) అవ్యయం

18. "పావని పాఠశాలకు వెళ్ళి, చదువుకుంది". ఈ వాక్యంలో కర్త ఎవరు?( )

1) నిద్రపోయింది 2) పాఠశాలకు

3) వెళ్ళి 4) పావని

సొంత వాక్యాలలో రాయండి.

19. జరుగుబాటు ______________________________

______________________________

20. వడివడిగా ______________________________

______________________________